# దళితులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు

- దళితబంధు ఇవ్వకపోతే ఊరుకోం..
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్

కామారెడ్డి, జనవరి 20 : దళితులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తెచ్చిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. దళితబంధు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నడుపుల రామస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి సుంకపాక చంద్రం, నాయకులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


అవగాహన కల్పిస్తున్న మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది

## 'బేటీ బచావో-బేటీ పడావో'పై అవగాహన

నస్రుల్లాబాద్, జనవరి 20: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దుర్కి గ్రామంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావోపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది తులసి మాట్లాడుతూ... బాల్య వివాహాల నివారణ, బాలికల రక్షణ, చదువు ప్రాముఖ్యత, లింగ సమానత్వం, నైపుణ్యాలు, సఖీ సెంటర్ సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణ, ఉప సర్పంచ్ ఖదీర్, అంగన్వాడీ సూపర్వైజర్ వాణి, డాక్టర్ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలి


విద్యార్థులకు సూచనలిస్తున్న సైబర్ సెల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ ప్రసాద్

కామారెడ్డి, జనవరి 20 : జిల్లా కేంద్రంలోని వీఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ సెల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ.. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెస్సేజ్లను నమ్మవద్దని, లోన్ యాప్స్ డౌన్లోడ్ చేసుకోవద్దన్నారు. బహుమతులు, ఉద్యోగాల పేరిట కొందరు మోసాలకు పాల్పడుతారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి మోసాలబారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరి పంట పరిశీలన

బీబీపేట్, జనవరి 20: మండలంలోని ఇస్సానగర్లో సాగుచేస్తున్న వరిని ఏఈవో రాఘవేంద్ర శనివారం పరిశీలించారు. పంటలో కాండం తొలచు పురుగును గుర్తించి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పొలం గట్ల మీద కలుపు ఉండకుండా చూసుకోవాలన్నారు. యూరియా అధికంగా వాడితే అగ్గి తెగులు ఆశించే ఆవకాశం ఉంటుందన్నారు.


పంటను పరిశీలిస్తున్న ఏఈవో రాఘవేంద్ర

## తాళం వేసిన ఇంట్లో చోరీ

- 3.50 లక్షల నగదు, బంగారం, వెండి అపహరణ

కామారెడ్డి, జనవరి 20: జిల్లాకేంద్రంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. పట్టణ సీఐ చంద్రశేఖర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్యనగర్ కాలనీకి చెందిన తన్నీరు శేఖర్ ఈ నెల 18న ఇంటికి తాళం తిరుపతికి వెళ్లాడు. ఇంటికి తాళం ఉండడాన్ని గమనించి దొంగలు శుక్రవారం రాత్రి లోపలికి చొరబడి నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్లారు. రూ. 3.50 లక్షల నగదుతోపాటు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి సామగ్రి, రెండు ల్యాప్టాప్లు పోయినట్లు శేఖర్ అల్లుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాన్సువాడ రూరల్, జనవరి 20 : మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించడంతో పాటు వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం శేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.


క్యారమ్ ఆడుతూ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి

## న్యాయవాదులకు క్రీడా పోటీలు

కామారెడ్డి, జనవరి 20: జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్.శ్రీదేవి హాజరై క్రీడలను ప్రారంభించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి లాల్సింగ్, శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి నిమ్మ వెంకట్ రెడ్డి, కోశాధికారి నాగేంద్ర, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీధర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీర్కూర్ పీహెచ్సీ తనిఖీ

నస్రుల్లాబాద్, జనవరి 20: బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎంపీపీ రఘు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారిణి శ్రీలేఖ ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ రఘు


సభ్యత్వ రసీదులతో పంచాయతీ కార్యదర్శులు

## పీఆర్ సెక్రటరీ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

బీబీపేట్, జనవరి 20: మండలంలో శనివారం తెలంగాణ పంచాయతీ రాజ్ సెక్రటరీ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సభ్యత్వాలు చేయించారు. తెలపారు. ఓపీఎస్తోపాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్, నాలుగేండ్లు సర్వీస్ కాలం తదితర సమస్యలను ఫెడరేషన్ ఆధ్వర్యంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.


గెలుపొందిన క్రీడాకారులతో ఏబీవీపీ నాయకులు

## ముగిసిన యువజనోత్సవాలు

కామారెడ్డి, జనవరి 20 : జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బొడ్డు శంకర్ హాజరై వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందివారికి బహుమతులను అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 'అయోధ్య' సంబురాలు ఘనంగా నిర్వహించాలి

బాన్సువాడ రూరల్, జనవరి 20 : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 22న సంబురాలను ఘనంగా నిర్వహించాలని ఇబ్రహీంపేట్ సర్పంచ్ నారాయణ రెడ్డి సూచించారు. గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద గ్రామ పెద్దలతో శనివారం సమావేశమై ఉత్సవాలపై చర్చించారు. ఇంటింటా దీపాలు వెలిగించాలన్నారు. ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## బియ్యం వితరణ

మాచారెడ్డి, జనవరి 20 : అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలంలోని సోమార్పేట హనుమాన్ ఆలయంలో అన్నదానం కోసం స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ అజీజ్ 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ధర్మాచారి, శ్రీనివాస్, రామచంద్రం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి దర్శనానికి స్పెషల్ రైళ్లు

పెద్దపల్లి, జనవరి 20 (నమస్తే తెలంగాణ): అయోధ్య శ్రీ రాముల వారి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 22న జరుగనుండగా, రైల్వే శాఖ మన రాష్ట్రం నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. ఈ నెల 29 నుంచి వచ్చే మార్చి 3వ తేదీ వరకు అయోధ్య ధాం రైల్వే జంక్షన్కి సికింద్రాబాద్, ఖాజీపేట, జాల్నా నుంచి ఆస్థా స్పెషల్ సర్వీసులు నడపాలని నిర్ణయించింది. జాల్నా నుంచి అయోధ్య ధాం జంక్షన్కు (వయా పర్బని-పూర్ణా-నాందేడ్-నిజామాబాద్-కరీంనగర్-పెద్దపల్లి-బల్లార్షా మీదుగా) రైలు నంబర్ (07649) ఫిబ్రవరి 4న నడుస్తుంది. ఉదయం 9:30 గంటలకు జాల్నా నుంచి బయలుదేరి బాసరకు మధ్యాహ్నం 3:15 గంటలకు, నిజామాబాద్కు సాయంత్రం 4కు చేరుకొని 6న ఉదయం 3:35 గంటలకు అయోధ్య చేరుకోనున్నది. ఇక అయోధ్య ధాం నుంచి జాల్నా వరకు రైలు నంబర్ (07650) ఫిబ్రవరి 6న నడుస్తుంది. అక్కడ మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి నిజామాబాద్ జంక్షన్కు రాత్రి 11:10కు, బాసరకు 11:53 గంటలకు, మరుసటి రోజు 6 గంటలకు జాల్నాకు చేరుకుంటుంది.

## జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్గా పోసానిపేట్ వాసి


సునందనారాణి

సదాశివనగర్/ రామారెడ్డి, జనవరి 20: మండలంలోని పోసానిపేట్ గ్రామానికి చెందిన సునందనారాణిని రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్గా నియమించింది. ఆమె ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లా హార్టికల్చర్ పీడీగా బాధ్యతలు నిర్వహించారు. సునందనారాణి పదో తరగతి వరకు రామారెడ్డిలోని బాలికల పాఠశాలలో విద్యను అభ్యసించింది. ఆమె నియామకంపై మండల ప్రజలు, బాల్య మిత్రులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## స్పీడ్గన్తో వేగ నియంత్రణ

పిట్లం, జనవరి 20: మండలంలోని జాతీయ రహదారిపై పోలీసు సిబ్బంది స్పీడ్ గన్తో శనివారం వేగ నియంత్రణ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ.. స్పీడ్గన్ ద్వారా వాహనాల వేగాన్ని గుర్తించి జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. అతివేగం ప్రమాదకరమని అన్నారు. పోలీసు సిబ్బంది బుచ్చయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలి



మాచారెడ్డిలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్రెడ్డి, కల్వరాల్లో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి/ మద్నూర్/ నిజాంసాగర్/ సదాశివనగర్/ మాచారెడ్డి/ రాజంపేట్/ బాన్సువాడ రూరల్, జనవరి 20: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించారు. ఓటరు నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, బీఎల్వోలు పాల్గొన్నారు. మద్నూర్తోపాటు శేఖాపూర్, మేనూర్, కొడిచిర గ్రామాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ను తహసీల్దార్ ముజీబ్ పరిశీలించారు. గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను గిర్దావర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, బాలరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈనెల 21వ తేదీ వరకు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని నిజాంసాగర్ తహసీల్దార్ భిక్షపతి కోరారు. నిజాంసాగర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఓటు హక్కు నమోదు ప్రక్రియ తీరును ఆయన పరిశీలించారు. రైతు బంధు సమితి మండల కన్వీనర్ మహేందర్కుమార్, గిర్దావర్ అంజయ్య, జీపీ కార్యదర్శి గంగారాం ఉన్నారు. సదాశివనగర్లోని కల్వరాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ పరిశీలించారు. అర్హులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట తహసీల్దార్ హిమబిందు, జూనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు ఉన్నారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ నమోదు ప్రక్రియను కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్రెడ్డి, తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ మాలిక్ పరిశీలించారు. రాజంపేట మండలంలో ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ను తహసీల్దార్ అనిల్కుమార్, నాయబ్ తహసీల్దార్ సంతోషి, ఆర్ఐ సంతోష్కుమార్ పర్యవేక్షించారు. బాన్సువాడ మండలంలోని కోనాపూర్, సంగోజీపేట్, హన్మాజీపేట్ గ్రామాల్లో పోలింగ్ బూత్లను తహసీల్దార్ వరప్రసాద్ పరిశీలించారు.

**ప్రత్యేక ఓటరు నమోదులో అధికారులు**

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, జనవరి 20: లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామ పరిధిలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటరాములు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదో తరగతిలో ప్రవేశానికి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 6, 7వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా విద్యార్థులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

## 23న జాబ్ మేళా

బిచ్కుంద, జనవరి 20: బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 23న జాబ్మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్సీఎల్ టెక్ బీఈఈ కంపెనీ ఆధ్వర్యంలో ఆదేశాల మేరకు జాబ్మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జుక్కల్ నియోజక వర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2022-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసుకోనున్న ఎంపీసీ, ఎంఈసీ అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు. ఎస్సెస్సీ, ఇంటర్ మొదటి సంవత్సరం పాస్ మెమోలు, ఆధార్ జిరాక్స్, ఒక ఫొటో, ఆండ్రాయిడ్ మొబైల్ డ్రైవ్తో జాబ్మేళాకు హాజరుకావాలని తెలిపారు.

## కాశీ టు కన్యాకుమారి


ఆర్థిక సహాయం అందజేస్తున గ్రామస్తులు

పెద్ద కొడప్గల్, జనవరి 20: రాజస్థాన్కు చెందిన హీరాలాల్ కాశీ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్నాడు. 161 నంబర్ జాతీయ రహదారిపై చేస్తున్న అతడి పాదయాత్ర శనివారం మండలంలోని బేగంపూర్ చౌరస్తాకు చేరుకున్నది. అతడికి బేగంపూర్ గ్రామస్తులు కొంత ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో జూకంటి ఓంకార్, వి.గోపాల్, మచ్చేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామారెడ్డి, జనవరి 20: మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన గిరి నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతడు మద్దికుంట శివారులోని సోలార్ ప్లాంట్లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించేవాడు. బాధిత కుటుంబానికి జేడబ్ల్యూఎస్ సోలార్ సంస్థ యాజమాన్యం లక్ష రూపాయల నగదును ఎంపీపీ నారెడ్డి దశరథ్రెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మిడి రాంరెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, తోట లింగం, సాయారెడ్డి, సోలార్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

ఎల్లారెడ్డి, జనవరి 20: ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్ కుమార్ సందర్శించారు. పరీక్షకు మొత్తం 396 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 271మంది మాత్రమే హాజరయ్యారని ఎంఈవో వెంకటేశం తెలిపారు. డీఎల్పీవో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

## సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

రామారెడ్డి, జనవరి 20: మండలంలోని మద్దికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను ఎంపీపీ నారెడ్డి దశరథ్రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిషత్ నిధులు లక్షా50వేల రూపాయల ఖర్చుతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ బొమ్మడి రాంరెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిలత, గ్రామస్తులు సాయిరెడ్డి, రాజాగౌడ్, తోట లింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

ఎల్లారెడ్డి/ సదాశివనగర్, జనవరి 20: ఎల్లారెడ్డి మండల స్థాయి గణిత పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ చూపారు. వారికి ఎస్ఎంసీ చైర్పర్సన్ లావణ్య, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు అంజిలప్ప, ప్రిన్సిపాల్ సాయిబాబా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. మండలస్థాయి గణిత టాలెంట్ పోటీల్లో సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాలకు చెందిన నవ్య, శివాని, పూజా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి తదితరులు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు.

## రాములోరికి ఆరు అడుగుల వత్తితో దీపం

డోంగ్లీ, జనవరి 20: అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను పురస్కరించుకొని డోంగ్లీలోని రాములోరికి గ్రామ మహిళలు ఆరు అడుగుల వత్తిని తయారు చేశారు. రామాలయంలోని పెద్ద గంపలో 21 కిలోల నూనెను పోసి వెలిగించారు. ఈ దీపం ఐదు రోజులపాటు వెలుగుతుందని ఆలయ అర్చకుడు హరి భక్తపారాయణ్ నర్సింగ్ మహరాజ్ తెలిపారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **TORLIKONDA BUCHANNA**, H.No.1-1/13/2, Aloor, (M) Aloor, (D) Nzb changed my surname as **THORLIKONDA BUCHANNA**
NTZ-324605

**CHANGE OF NAME**
★I, **TORLIKONDA MUTHEVVA**, W/o. THORLIKONDA BUCHANNA H.No.1-1/13/2, Aloor, (M) Aloor, (D) Nzb changed my surname as **THORLIKONDA MUTHEVVA**
NTZ-324605

**CHANGE OF NAME**
★I, **TORLIKONDA GANGAMANI**, W/o. THORLIKONDA CHINNA MALLAREDDY H.No. 1-1/13/2, Aloor, (M) Aloor, (D) Nzb changed my surname as **THORLIKONDA GANGAMANI**
NTZ-324605

**EDUCATION**
★**Admissions:** రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

**WANTED**
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

**PROPERTY FOR SALE**
★**Bowenpally, Secunderabad** 1800 Sq.ft. Duplex House in 166 Sq.yds. with adjacent Open Plot 124 Sq.yds. East/North Facing. 9849334767.
NT-08418

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం


ధ్వంసమైన ట్రాన్స్ఫార్మర్ను పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాస్గౌడ్

నిజాంసాగర్, జనవరి 20: నిజాంసాగర్లోని ఆయిల్కుంట సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండుగులు ధ్వంసం చేశారు. అందులో ఉన్న కాపర్ సుమారు లక్ష రూపాయల విలువ చేసే వైర్లు, ఆయిల్, కాయిల్స్ చోరీ చేశారు. శనివారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించి ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్గౌడ్కు సమాచారం అందించారు. దీంతో ఆయన ఎస్సై రాజశేఖర్కు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్నారు. ఘటనా స్థలాన్ని ఏఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ఫార్మర్ల దొంగలు పెరిగారని, రెండు రోజుల్లో రెండు ప్రదేశాల్లో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు, ఆయిల్ చోరీ చేశారని అన్నారు. రైతులు రాత్రి వేళల్లో గస్తీ కాయాలని సూచించారు.

## మీ భద్రతే.. కుటుంబానికి రక్షణ

ఎల్లారెడ్డి, జనవరి 20: 'మీ భద్రతే.. కుటుంబానికి రక్షణ' అని మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా లింగంపేటలోని బాలుర పాఠశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ఎంవీఐ ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ను తప్పనిసరి ధరించాలన్నారు. లింగంపేట ఏఎస్సై ప్రకాశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఎలాంటి తినుబండారాలు తీసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రుల ఫోన్కు వచ్చే ఓటీపీని ఎవరికీ తెలుపొద్దన్నారు. విద్యార్థులు చెడు వ్యవసాలకు దూరంగా ఉండాలని సూచించారు. సదస్సులో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తపాలా పథకాలపై అవగాహన

మద్నూర్, జనవరి 20: పోస్టాఫీసులో అమలు చేస్తున్న పలు పథకాలపై జిల్లా పోస్టల్ అధికారి శనివారం అవగాహన కల్పించారు. మద్నూర్లోని పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాలకు చెందిన పోస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పొదుపు పథకాలు, సీనియర్ సిటిజన్స్ స్కీం, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమా తదితర పథకాలపై అవగాహన కల్పించారు. లచ్చన్ గ్రామానికి చెందిన దేవిదాస్కు మంజూరైన రూ.62వేల విలువైన చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారులు వేణు, పవన్రెడ్డి, గంగాధర్, గోపాల్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుడికి ఎంపీ ఆర్థిక సాయం

*మండలంలోని వజ్జపల్లి తండాకు చెందిన మాలోత్ రాహుల్ జాతీయ స్థాయి అండర్-18 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. అతడిది నిరుపేద కుటుంబం కావడంతో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై యువకుడిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.*
*- సదాశివనగర్, జనవరి 20*